శనిగరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్



బీఆర్ఎస్‌లో చేరుతున్న సీపీఐ కార్యదర్శి వెల్ది ఆనందరావు

కోహెడను అభివృద్ధి చేశా.. మరింత చేస్తా

- మరోసారి ఆశీర్వదించండి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- శనిగరంలో రోడ్‌షో

కోహెడ, నవంబర్ 27 : మండలంలోని శనిగరం గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి గెలిపించాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పీటీసీ నాగరాజు శ్యామలతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.23 కోట్లతో శనిగరం ప్రాజెక్టు వాల్వ్ నిర్మించినట్లు తెలిపారు. సిద్దిపేట రంగనాయకసాగర్ నుంచి మళ్లారం తాగునీటి సరఫరా శుద్ధీకరణ కేంద్రం నుంచి నీళ్లు వస్తున్నాయని, శనిగరం ఆయకట్టు రైతులు మూడు పంటలు పండించవచ్చన్నారు. ఐబీ గెస్ట్‌హౌస్‌ను పునఃరుద్ధరించి టూరిజం పాయింట్ చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, నాయకులు కొక్కుల సురేశ్, నాయకులు నాగరాజు మధుసూదన్‌రావు, ఆవుల మహేందర్, అబ్దుల్ రహీం, కొక్కుల సురేశ్, పిల్లి రాజయ్య, పాము శ్రీకాంత్, ఎంపీటీసీ కొంపెల్లి స్వరూప, కర్ర పెద్ద రవి, భీంరెడ్డి రాజిరెడ్డి, జాలిగాం శంకర్, పోలవేని కుమారస్వామి, తోట ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన సీపీఐ మండల కార్యదర్శి

కోహెడ, నవంబర్ 27 : సీపీఐ మండల కార్యదర్శి వెల్ది ఆనందరావు సోమవారం ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో 20మంది కార్యకర్తలతో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పేర్యాల రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, నాయకులు అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి

- బీఆర్ఎస్ యువనేత ఇంద్రనీల్
- ఎల్లమ్మ చెరువు కట్టపై వాకర్స్‌తో వాకింగ్
- సతీశ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్టపై ఇంద్రనీల్‌తో బీఆర్ఎస్‌కు జైకొడుతున్న వాకర్స్

18వ వార్డులో కారు గుర్తుకు ఓటువేయాలని కోరుతున్న కౌన్సిలర్ మిర్యాల రమేశ్

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 27 : పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ యువ నాయకుడు వొడితెల ఇంద్రనీల్ కోరారు. పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై సోమవారం వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేశారు. అనంతరం కూరగాయల దుకాణాల వద్ద ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్ బొజ్జ హరీశ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అయూబ్, బీఆర్ఎస్ నాయకులు భూక్యా లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్, మధుకర్, విజయభాస్కర్, కామిరెడ్డి క్రాంతిరెడ్డి, మేకల వికాస్, గందె చిరంజీవి, సిరిసిల్ల సతీశ్, బత్తుల జగ్జీవన్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 27 : హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు ప్రజాప్రతినిధులు ఓటర్లను కోరారు. సతీశ్‌కు మద్దతుగా హుస్నాబాద్‌లో సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు రమాదేవి, వేణు, గూళ్ల రాజు, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యురాలు లలిత, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ

కారు గుర్తుకు ఓటేసి మూడోసారి వొడితెల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని ఎంపీపీ లకావత్ మానస ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని మీర్జాపూర్‌లో ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

–హుస్నాబాద్ రూరల్, నవంబర్ 27

ప్రతిపక్షాలకు ఓట్లేస్తే బతుకులు ఆగం

తుర్కవానికుంటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ

అక్కన్నపేట, నవంబర్ 27 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఓట్లేస్తే మన బతుకులు ఆగమైపోతాయని ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పోతారం(జే), ధర్మారం, తుర్కవానికుంట, మసిరెడ్డితండా, ర్యాగటోనిపల్లి, కపూర్‌నాయక్‌తండాల్లో స్థానిక బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, నాయకులు కాసర్ల అశోక్‌బాబు, కందుల రాంరెడ్డి, లింగాల సాయన్న, కరివేద నరేందర్‌రెడ్డి, మాలోత్ రామచందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే
అభివృద్ధి ఆగుతుంది..

బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం

హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతున్న కూర్మాచలం అనిల్, ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధులు

హుస్నాబాద్, నవంబర్ 27: కాంగ్రెస్‌కు ఓటేస్తే హుస్నాబాద్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కూర్మాచలం అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూకే ఎన్ఆర్ఐ విభాగం ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. పదేండ్లలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరిగిందో ఇతర దేశాల నుంచి వచ్చి చూస్తే తెలుస్తున్నదన్నారు. హుస్నాబాద్ పట్టణం పెద్ద నగరాలను తలపించేలా తయారవుతున్నదని తెలిపారు. నాన్‌లోకల్‌కు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి మాటలు నమ్మితే గోసపోతామన్నారు. కరీంనగర్‌లో చెల్లని నాయకుడు హుస్నాబాద్‌లో చెల్లుతాడా అని ప్రశ్నించారు. సతీశ్‌కుమార్ మంచితనాన్ని చూసే దేశ విదేశాల్లో ఉన్న మేమందరం వచ్చి ఇక్కడ ఆయనకు మద్దతుగా ప్రచారం చేస్తున్నామన్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నాయకులు రాదారపు సతీశ్‌కుమార్, ఇసంపల్లి రమేశ్, మధు యాదవ్, లక్ష్మారెడ్డి, రాజ్‌కుమార్, పవీణ్ పంతులు, దూస గణేశ్ పాల్గొన్నారు.

సతీష్‌కే గౌడ కులస్తుల మద్దతు

హుస్నాబాద్, నవంబర్ 27: నియోజకవర్గంలోని గౌడ కులస్తులు ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు గౌడ సంఘం నేత, భీమదేవరపల్లి జడ్పీటీసీ వంగ రవీందర్‌గౌడ్ చెప్పారు. సోమవారం పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో జరిగిన నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల నుంచి వచ్చిన గౌడ కులస్తులు, గౌడ ప్రజాప్రతినిధుల సమావేశంలో గౌడ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సతీశ్‌కుమార్ గెలుపుకోసం గౌడ కులస్తులందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

అన్నదానం చేస్తున్న ఏరిస్ కంపెనీ సిబ్బంది

పంటలకు సూక్ష్మపోషకాలు అవసరం

హనుమకొండ సబర్బన్, నవంబర్ 27: అన్ని రకాల పంటలకు సూక్ష్మపోషకాలు అత్యంత కీలకమని ఏరిస్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి రాజారెడ్డి అన్నారు. ప్రముఖ సూక్ష్మపోషకాల తయారీ సంస్థ అయిన ఏరిస్ అగ్రో లిమిటెడ్ 54వ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలోని మల్లికాంబ, సహృదయ, ఆనంద వృద్ధాశ్రమాల్లో కంపెనీ తరపున సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి రాజారెడ్డి మాట్లాడుతూ పంటలకు ప్రధాన పోషకాల తోపాటు ద్వితీయ, తృతీయ పోషకాల అవసరం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఏరిస్ ఇండియా లిమిటెడ్ కంపెనీ పంటలకు కావాల్సిన అన్ని రకాల పోషకాలను ఉత్పత్తి చేస్తున్నదని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అధిక దిగుబడి సాధించాలని కోరారు. కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, పున్నం చందర్, ముణింధర్‌రెడ్డి, ప్రసాద్, తిరుపతి, నాగరాజు, మహేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన సీపీఐ జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యుడు

భీమదేవరపల్లి, నవంబర్ 27: ముల్కనూరులో సోమవారం సీపీఐ జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యుడు కూన యాదగిరి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ పరిపాలనా విధానం నచ్చి బీఆర్ఎస్‌లో చేరినట్లు యాదగిరి తెలిపారు. పేద ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపీటీసీ అప్పని పద్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్‌రెడ్డి, నాయకులు కాలేరు శివాజీ, గూడ రాజ్‌కుమార్, అల్లం సతీశ్, దార్న శ్రీనివాస్, శనిగరం సదానందం, మాడ్గుల అశోక్, జక్కుల రాజు, గుడికందుల పూర్ణచందర్, అర్జున్, సుధాకర్ పాల్గొన్నారు.

యాదగిరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్